
www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 15 డిసెంబర్ 2023






# హారర్ లేదా అడల్ట్ ఇదే ప్రజెంట్



# హారర్ లేదా అడల్ట్ ఇదే ప్రజంట్

ప్రతి వారం థియేటర్స్ లో వేరు వేరు భాషలలో సినిమాలు విడుదల అవుతూ ఉంటాయి. చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా కంటెంట్ బావుంటే చాలు ప్రేక్షకులు ఆదరించడం ఏమాత్రం వెనకాడరు. వచ్చే సినిమాలలో కొన్ని సైలెంట్ హిట్స్ గా మారుతాయి. మరికొన్ని అయితే హెవీ ఎక్స్ పెక్టేషన్స్ తో వచ్చి డిజాస్టర్ అవుతూ ఉంటాయి. అలాగే డిజిటల్ స్ట్రీమింగ్ సంస్థలు కూడా ప్రతి వారం కొత్త కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ ల ద్వారా ప్రేక్షకులకి ఎంటర్టైన్మెంట్ అందిస్తూనే ఉంటాయి. ఇక థియేటర్.. ఓటీటీ ఇవి రెండిటికి తేడా ఏంటో అందరికీ తెలిసిందే. ఓటీటీ వచ్చేసరికి సెన్సార్ ఏమీ ఉండకపోవడంతో ఎలాంటి కంటెంట్నైనా సరే మనం చూపించవచ్చు. ఇక థియేటర్ విషయానికి వచ్చేసరికి కొన్ని బౌండరీస్ అనేవి ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ఇక ఈ మధ్య కాలంలో అలాంటి బౌండరీస్ ఏమీ లేకుండా ఓటీటీ, థియేటర్లకు ఒకటే లాంటి కంటెంట్ని తీసుకుంటున్నారు దర్శకులు. ఎక్కువగా ఈ మధ్య కాలంలో ప్రేక్షకులు ఆదరించే కథల విషయానికి వస్తే అధికంగా హారర్ లేదా అడల్ట్ కంటెంట్ పైనే మక్కువ చూపిస్తున్నారు.

హారర్, అడల్ట్, థ్రిల్లర్స్కి ఎక్కువగా ఆదరణ ఉంటుంది. అవి ఓటీటీలో అయినాసరే థియేటర్లో వచ్చినా సరే ఈ సినిమాలకు ఆదరణ ఉంటుంది. ఫ్యామిలీ, కామెడీ, లవ్, యాక్షన్ స్టోరీస్తోపాటు వీటికి కూడా మంచి బజ్ క్రియేట్ అవుతుందనే చెప్పాలి. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఎక్కువగా హారర్, అడల్ట్ మూవీస్ వస్తున్నాయి. ఒక వారంలో ఐదు, ఆరు సినిమాలు విడుదలయితే అందులో కనీసం 4 సినిమాలు హారర్, లేదా అడల్డ్ సినిమాలే ఉంటున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ మధ్య విడుదలయిన బైరాన్ పల్లి, పొలిమేర2, అతిథి వెబ్సిరీస్, మంగళవారం, తంతిరం, కోష్టి, పిండం ఇలా ఎన్నో హారర్ మూవీస్ ఉన్నాయి. ఇక అడల్ట్ విషయానికి వస్తే ఇటీవలె విడుదలైన బేబి, యానిమల్, మంగళవారం ఇవన్నీ కూడా అడల్ట్కి సంబంధించిన చిత్రాలు. ఈ మూవీస్ ఫ్యామిలీ అందరికితో కలిసి చూడలేని చిత్రాలు.



కానీ ప్రేక్షకాదరణ మాత్రం వీటికే ఎక్కువగా లభిస్తుంది. అలాగే ఇవి ఓటీటీ అయినా థియేటర్ అయినా ఎక్కడ రిలీజ్ అయినా కూడా దూసుకుపోతున్నాయి. హారర్ సినిమాల




విషయానికి వస్తే... పొలిమేర2 మూవీ ఓటీటీలో విడుదలై సక్సెస్ అయిన పొలిమేర చిత్రానికి సీక్వెల్గా వచ్చిందే 'మా ఊరి పొలిమేర 2'. సత్యం రాజేష్ ప్రధాన పాత్ర చేసిన దీన్ని అనిల్ విశ్వనాథ్




తెరకెక్కించారు. ఇందులో కామాక్షి భాస్కర్ల, బాలాదిత్య, గెటప్ శ్రీను, రాకేందు మౌళి తదితరులు నటించారు. ఈ చిత్రాన్ని శ్రీ కృూఎష్ణ క్రియేషన్స్ బ్యానర్పై గౌరీ కృూఎష్ణ నిర్మించారు. దీనికి జ్ఞాని సంగీతం అందించారు. చేతబడుల కాన్సెప్టుతో వచ్చిన 'మా ఊరి పొలిమేర' ఓటీటీలో విడుదలై భారీ రెస్పాన్స్ అందుకుంది. దీంతో దీనికి సీక్వెల్గా తెరకెక్కిన 'మా ఊరి పొలిమేర 2' మూవీని థియేటర్లలో తీసుకు రావాలని డిసైడ్ అయ్యారు. దీనికి ఆరంభంలోనే మంచి హైప్ వచ్చింది. దీనికితోడు ప్రచార చిత్రాలకు రెస్పాన్స్ రావడంతో ఈ చిత్రం మొత్తంగా రూ. 3.50 కోట్లు థియేట్రికల్ బిజినెస్ అయింది.



డిసెంబర్ 1న రిలీజ్ అయిన ఈ సినిమా యూత్ ని విపరీతంగా ఆకట్టుకుంటూ.. బాక్స్ ఆఫీస్ వద్ద కలెక్షన్స్ సునామి సృష్టిస్తుంది. అయితే ఈ మూవీ పై పలువురు విమర్శలు చేస్తున్నారు. యూత్ పై చెడు ప్రభావం చూపేలా సినిమా ఉందంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ లో కూడా ఓ ఎంపీ ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. మేకర్స్ ని తప్పుబట్టారు. తాజాగా ఈ మూవీ గురించి రాజకీయనాయకుడు, లోక్ సత్తా పార్టీ అధినేత జయప్రకాశ్ నారాయణ్ కామెంట్స్ చేశారు. సినిమాల వల్ల మనుషులు మారిపోరు, చెడిపోరు. కానీ వారి ఆలోచన విధానం పై మాత్రం ప్రభావితం చూపుతాయి. సినిమా మేకర్స్ కి కూడా సమాజం పట్ల భాద్యత ఉండాలి. మంచి ఆలోచనలు కలిగేలా చేయకపోయినా పర్వాలేదు. చెడు ఆలోచనలు కలిగేలా సినిమాలు తెరకెక్కించకుండా ఉంటే బాగుటుంది అని పేర్కొన్నారు.







**మంగళవారం...** పాయల్ రాజ్పూత్ ప్రధాన పాత్రలో అజయ్ భూపతి తెరకెక్కించిన పాన్ ఇండియా సినిమా 'మంగళవారం'. మిస్టీరియస్ థ్రిల్లర్గా తెరకెక్కిన ఈ సినిమా నవంబర్ 17న విడుదలైంది. 'ఆర్ఎక్స్ 100' లాంటి విజయం తర్వాత హీరోయిన్ పాయల్ రాజ్పూత్, డైరెక్టర్ అజయ్ భూపతి కాంబినేషన్లో ఈ సినిమా వచ్చింది. స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ సంయుక్తంగా దీనిని నిర్మించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న మంగళవారం చిత్రం ఓటీటీలోకి విడుదల అయ్యేందుకు రెడీగా ఉంది. ప్రముఖ ఓటీటీ సంస్థ డిస్నీ ప్లస్ హాట్స్టార్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 26న మంగళవారం రోజునే ఈ చిత్రాన్ని ఓటీటీలోకి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అమెజాన్ప్రైమ్లో మంగళవారం విడుదల కాబోతుంది. మిగతా 3వ పేజీలో...

సూర్య చిత్ర www.suryaa.com



2వపేజీ తరువాయి...



**యానిమల్...** బాలీవుడ్లో తనదైన నటనతో పాటు విభిన్నమైన సినిమాలు చేస్తూ సుదీర్ఘ కాలంగా స్టార్ హీరోగా వెలుగొందుతోన్నాడు రణ్బీర్ కపూర్. ఈ మధ్య కాలంలో ఎన్నో ప్రయోగాలు చేస్తూ సక్సెస్లు సొంతం చేసుకుంటోన్న అతడు.. ఇటీవలే 'యానిమల్' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. దీనికి ఆరంభంలోనే మంచి టాక్ రావడంతో రెస్పాన్స్ భారీగానే వస్తోంది. రెండో వారంలోనూ ఇది జోరును కొనసాగిస్తూ ముందుకు సాగుతోంది. ఇందులో ర్ష్మిక హీరోయిన్గా.. అనిల్ కపూర్, బాబీ డియోల్, శక్తి కపూర్ కీలక పాత్రలు పోషించారు. ఫుల్ లెంగ్త్ యాక్షన్తో రూపొందిన 'యానిమల్' మూవీపై ఆరంభం నుంచే భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. దీంతో ఈ మూవీ థియేట్రికల్ హక్కులకు భారీగానే డిమాండ్ వచ్చింది. ఫలితంగా ఈ యాక్షన్ మూవీకి దాదాపు రూ. 200 కోట్లు మేర బిజినెస్ జరిగినట్లు తెలిసింది. అందుకు అనుగుణంగానే ఈ సినిమాను దాదాపు 4000లకు పైగా థియేటర్లలో రిలీజ్ చేశారు.


**తంతిరం...** సినిమా బాగుంటే చాలు భారతదేశం లొ సినిమా ప్రేక్షకులు బ్రహ్మారథం పడుతున్నారు. అదే నమ్మకంతో కంటెంట్ ని మాత్రమే నమ్మి క్వాలిటి కి బడ్జెట్ కి ఏమాత్రం రాజీ కాకుండా తీసిన చిత్రం తంతిరం. ఈ చిత్రం నుంచి విడుదలయ్యిన ప్రమెషనల్ కంటెంట్ సాంగ్, టీజర్, పోస్టర్స్ నెటిజన్స్ విపరీతంగా ఆకట్టుకుంంది. అంతే కాదు ట్రైలర్ కి దాంట్లొ వచ్చిన రీ రికార్డింగ్ కి థ్రిల్ అయ్యారు. శ్రీకాంత్ గుర్రం, ప్రియాంక శర్మ లాంటి



అందమైన జంటని తీసుకుని దర్శకుడు ముత్యాల మెహర్ దీపక్ ని దర్శకుడిగా పరిచయం చేస్తూ సినిమా బండి బ్యానర్ లో శ్రీకాంత్ కంద్రుగుల నిర్మాతగా నిర్మించిన చిత్రం తంతిరం.

**బేబి...** మంచి కథను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తా రని బేబి విజయంతో రుజువైందని చిత్ర దర్శకుడు సాయిరాజేష్ అన్నారు. బేబి చిత్ర విజయోత్సవ యాత్రలో భాగంగా శనివారం శ్రీకాకుళం నగరంలోని సరస్వతి థియేటర్లో చిత్ర యూనిట్ ప్రేక్షకులను కలుసుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా చిత్రదర్శకుడు సాయిరాజేష్ మాట్లాడుతూ తమిళనాడులో పరిస్థితుల కారణంగా ఓ ముగ్గురు జీవితాలు ఎలా మారాయో అనే యదార్థ గాదను కొంచెం మార్చు కొని ఈ చిత్రం తీశామన్నారు. త్వరలోనే శ్రీకాకుళం యాసపై ఓ రీమేక్ చిత్రం తీయనున్నట్లు వివరించారు. అవును రా అది నా పిల్లనే రా అంటూ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకులను పలకరించారు. సినిమాను ఆదరించిన ప్రేక్షకు లకు రుణపడి ఉంటామని మరో హీరో విరాజ్ అశ్విన్ అన్నారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ.. తెలుగు అమ్మాయినైన నన్ను ఆదరించినందుకు కృాఎ తజ్ఞతలు తెలిపారు. ముందుగా థియేటర్ మేనేజర్ చిత్రయూనిట్కి పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత శ్రీనివాస్ కుమార్నా యుడు, ఏజెంట్ తేజ తదితరులు ఉన్నారు.

**అతిథి వెబ్ సిరీస్...** ఒకప్పుడు హీరోగా తెలుగు ప్రేక్షకులను అలరించిన వేణు ఈమధ్య మళ్లీ సినిమాల్లో రీ ఎంట్రీ ఇచ్చినా ఆశించినంత సక్సెస్ అందుకోలేదు. రీ ఎంట్రీలో సినిమాలే కాదు వెబ్ సీరీస్ కూడా చేయాలని ఫిక్స్ అయ్యాడు వేణు. అందులో భాగంగానే డిస్నీ హాట్ స్టార్ లో అతిథి వెబ్ సీరీస్ చేశారు. ట్రైలర్ తో సీరీస్ హార్రర్ అప్పీల్ తెచ్చుకుంది. రాజా వర్ధన్ రవి వర్మ అలియాస్ రవి వర్మ (వేణు) ఒంటరిగా పెద్ద బంగ్లాలో కేవలం తన భార్యతో కలిసి ఉంటాడు. అనుకోకుండా ఒక నైట్ మాయ (అవంతిక) వర్షం కారణంగా అతని ఇంట్లోకి వెళ్తుంది. ఆ తర్వాత యూట్యూబర్ సవారి (వెంకటేష్) కూడా ఆ ఇంట్లోకి వెళ్తాడు. అంతకుముందే అక్కడ దెయ్యాల మిట్ట అనే ప్లేస్ గురించి తెలుసుకున్న సవారి. ఘోస్ట్ హంటర్ వీడియోస్ చేసే యూట్యూబర్ గా తన ప్రయత్నం చేయగా నిజంగానే తనకు దెయ్యం కనబడటంతో రవి వర్మ ఇంటికి వస్తాడు. రవి వర్మ ఇంట్లో మాయ, సవారి ఏం చేశారు. వీరిద్దరేనా ఇంకా ఎవరైనా ఆ ఇంట్లోకి వచ్చారా. భార్యతో ఒంటరిగా ఉంటున్న రవి వర్మ గతం ఏంటి..? అసలు ఆయన ఎవరు..? అక్కడ అతని దగ్గరే ఉన్న దెయ్యాల మిట్ట గురించి అతనికి తెలియదా అసలు రవి వర్మ ఎవరు అన్నది వెబ్ సీరీస్ చూసి తెలుసుకోవాల్సిందే.




ఇక ప్రేక్షకులు యువత ఆదరిస్తున్నారుకదా అని ఎలాంటి కంటెంట్ పడితే అలాంటిది తీసి మేకర్స్ క్యాష్ చేసుకోవాలని చూడడం కూడా సరైనది కాదని చాలా మంది భావిస్తున్నారు. ఒకప్పుడు ఫ్యామిలీ, క్లాసిక్, మాస్ మూవీస్కి కూడా ఎంతో మంచి ఆదరణ పొందిన దాఖలాలు ఉన్నాయి. కానీ త్వరగా జనాల్లోకి దూసుకుపోవలనే తత్వంతో కొందరు దర్శకులు ఎక్కువగా హారర్, అడల్ట్ని ఎంచుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. సమాజంలో జరిగే తప్పులకు పూర్తి భాద్యత సినిమాలు అనడం లేదు. అలా అనడం కూడా తప్పు. కానీ ఎంటర్టైన్మెంట్ తో పాటు కొంచెం సమాజం పై భాద్యత వహించి సినిమాలు తీస్తే బాగుంటుంది. స్వతంత్ర పోరాటంలో అలా సినిమా తీసేవారు. శివ, యానిమల్ లాంటి సినిమాలు చూస్తే.. ఎదుటవాడిని చంపేయాలనే భావన కలుగుతుంది. చిన్న పిల్లల్లో ఆ సినిమాలు మరింత ప్రభావం చూపిస్తాయి. అది దృష్టిలో పెట్టుకొని సినిమాలు తెరకెక్కిస్తే బావుంటుందని పలువురు భావిస్తున్నారు. దర్శకులు కనీసం ఇప్పటికైనా మారండి. మీ ఫ్యామిలీ మెంబర్స్తో కూడా కలిసి చూడదగ్గ చిత్రాలను తెరకెక్కించండి. బోల్డ్ కంటెంట్, ప్రజంట్ జనరేషన్, ఫాస్ట్ జనరేషన్ లాంటి పదాలను వాడి ఏవేవో చెత్త కథలను ఎన్నుకుంటూ ఎవరికి నచ్చినట్లు వారు తీయడం కూడా సరైనది కాదు. మంచి చూపకపోయినా పర్లేదు. చెడు మాత్రం చూపించడానికి ప్రయత్నించవద్దు. కచ్చితంగా సినిమాల ప్రభావం యువతమీద ఎంతైనా ఉంటుంది. జనరేషన్ ఫాస్ట్, స్లో అనేవి ఏమీ ఉండవు. పిల్లలు తమ తమ పెంకాలను బట్టి. వారి చుట్టూ ఉండే పరిసరాలు, అలవాట్లను బట్టి పరిస్థితులు మారుతుంటాయి. సంస్కృతి, సంప్రదాయాలనేవి ఎప్పుడూ ఒకేలాగా ఉండాలి. మనకు నచ్చినట్లు మనం స్క్రిప్ట్ను మార్చినట్లు పద్ధతులను కూడా మార్చుకోవడం అన్నది చాలా మూర్ఖత్వం. అదే విధంగా ఇటీవలె విడుదలైన ఓ హీరో చిత్ర గ్లింప్స్ కూడా చాలా అసభ్యకరంగా ఉన్నాయి. అలాంటి వాటితో సమాజానికి ఈ దర్శకులు ఏమి నేర్పించాలనుకుంటున్నారో చాలా మందికి అర్థం కాక తలలు బాదుకుంటున్నారు. కేవలం ఆ గ్లింప్స్ చూసి సినిమాకి వెళ్ళిపోవాలి యువత ఆ విధంగా ఆయన దాన్ని చిత్రీకరించారు.

(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# స్పై బ్యాచ్‌లో ఎవరు గెలిచినా డబ్బులు మాత్రం వాళ్లవేనట

బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 షో గురించి బుల్లితెర ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అద్భుతమైన ఆట తీరుతో అందరినీ అలరిస్తున్న ఈ షో మరో మూడు రోజుల్లో ముగిసిపో నుంది. అయితే ఉల్టా పుల్టా కాన్సెప్ట్ తో వచ్చి అందరికీ షాకిస్తున్న బిగ్ బాస్ షో నిర్వాహకులు ఇప్పుడు మరో సరికొత్త ట్విస్ట్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 14 వారాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 15వ వారంలోకి అడుగు పెట్టిన ఈ షో విన్నర్, రన్నరప్ లు ఎవరో తెలియబోతుంది. ముఖ్యంగా మిడ్ వీక్ ఎలిమినేషన్ లో ఎవరు ఎలిమినేట్ కాబోతున్నారు, టాప్ 5లో ఎవరెవరు ఉండబోతున్నారే దానిపై పెద్ద ఎత్తునే చర్చ సాగుతోంది.





అయితే స్పై బ్యాచ్ అంటే శివాజి, పల్లవి ప్రశాంత్, ప్రిన్స్ యావర్ లు.. ఈ ముగ్గురిలో ఎవరు గెలిచినా ప్రైజ్ మనీ ఎవరికో కన్ఫార్మ్ చేసేస్తున్నారు. వీళ్లను కాదని సీరియల్ బ్యాచ్ గెలిస్తే ఆ డబ్బులు ఎవరికి పోతాయో కూడా పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. అయితే ఓటింగ్ ప్రకారం ఇప్పటి వరకు టాప్ 1లో రైతుబిడ్డ పల్లవి ప్రశాంత్ ఉన్నాడు. ఇక రెండో స్థానంలో శివాజి, మూడో స్థానంలో అమర్ దీప్, నాలుగో స్థానంలో ప్రిన్స్ యావర్ ఉన్నారు. ఇక చివరి స్థానంలో ప్రియాంక జైన్ ఉండగా.. అంబటి అర్జున్ మిడ్ వీక్ ఎలిమినేషన్ తో బయటకు రాబోతున్నట్లు సమాచారం.ఒకవేళ ఇదే కనుక జరిగితే.. అంటే విన్నర్ గా పల్లవి ప్రశాంత్ గెలిచి డబ్బులు కొట్టేస్తే.. వాటిని రైతులకే ఇచ్చేస్తానని ఇప్పటికే ప్రకటించాడు రైతుబిడ్డ పల్లవి ప్రశాంత్. ఇక రెండో స్థానంలో ఉన్న శివాజియే ఓటింగ్ పెరిగి విన్నర్ అయితే... తనకు ఎంత గానో సాయం చేసి.. ఇన్నాళ్లు తన వెంటనే ఉన్న పల్లవి ప్రశాంత్, యావర్‌లకు డబ్బులు ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఎలాగు ప్రశాంత్ రైతులకు ఇవ్వాలనుకున్నాడు కాబట్టి ఆ పనిని శివాజేయే చేస్తాడట. అలాగే ఆర్థికంగా కాస్త వెనుక ఉన్న యావర్ కు కూడా అందులో కొత్త మొత్తాన్ని ఇచ్చి సాయం చేయబోతున్నాడట.

ఒకవేళ అమర్ దీప్ గెలిచినా, ప్రియాంక జైన్‌లు గెలిచిన ఆ డబ్బును తమకోసమే ఉంచుకుంటారని అన్నారు. అమర్ కు ఇప్పటి వరకు హైదరాబాద్ లో ఇల్లు లేదని.. ఇందులో గెలిస్తే వచ్చే డబ్బుతో ఇల్లు కొనుక్కోవాలని అనుకున్నాడని ఆయన తల్లే నేరుగా చెప్పేసింది. ఇక ప్రియాంక ఫ్యామిలీ పరిస్థితి కూడా అంతగా ఏం బాలేదు. కాబట్టి ఆ డబ్బును తాను తన సొంతంగానే వాడుకుంటుంది. ఇలా విన్నర్‌లుగా నిలవకపోయినా... టాప్ 5 కంటెస్టెంట్లలో ఉన్న వాళ్లకే గనుక డబ్బులు ఆఫర్ చేస్తే... యావర్, ప్రియాంకలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే పల్లవి ప్రశాంత్, శివాజిలలో ఎవరో ఒకరు విన్నర్ అవుతారని ఇంట్లో వాళ్లకు కూడా ఓ క్లారిటీ వచ్చేసింది. అయితే అమర్ కు ఇప్పటికీ కప్పుపై ఆశలు ఉన్నాయి. కాబట్టి ప్రియాంక, యావర్‌లకు డబ్బులు ఆఫర్ చేస్తే వాళ్లు తీసుకుని వెళ్లిపోతారు. అయితే ఎక్కువ మొత్తంలో డబ్బులు ఆఫర్ చేసే అవకాశం మాత్రం కనిపించట్లేదు. ఓ పది లక్షలు.. లేదంటే 20 లక్షలు మాత్రమే ఆఫర్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

## గుండెలు పిండేసిన యావర్

ఈ మధ్య కాలంలోనే తెలుగు బుల్లితెరపైకి ఎన్నో రకాల షోలు పరిచయం అవుతున్నాయి. అయితే, అందులో చాలా అంటే చాలా తక్కువ కార్యక్రమాలు మాత్రమే విజయవంతం అవుతున్నాయి. అలాంటి వాటిలో బిగ్గెస్ట్ రియాలిటీ షోగా పేరొందిన బిగ్ బాస్ ఒకటి. గతంలో ఎన్నడూ చూడని కాన్సెప్టుతో వచ్చినా దీనికి తెలుగు ప్రేక్షకులు భారీ స్పందన అందించారు. దీంతో ఇప్పటి ఏడో సీజన్ వరకూ సక్సెస్‌ఫుల్గా రన్ అయ్యాయి. ఇక, ఈ సీజన్ ఫినాలేకు చేరడంతో తాజా ఎపిసోడ్లో ప్రిన్స్ యావర్ జర్నీ వీడియోను చూపించారు. అది ఎలా సాగిందో చూద్దాం పదండి!

టైటిల్ బరిలో ఆరుగురు : బిగ్ బాస్ ఏడో సీజన్లోని ఫినాలే వీక్లో ఆరుగురు కంటెస్టెంట్లు ఫైనలిస్టులుగా ఉన్నారు. వారిలో శివాజి, పల్లవి ప్రశాంత్, అమర్దీప్ చౌదరి, ప్రిన్స్ యావర్, ప్రియాంక జైన్, అంబటి అర్జున్లు టైటిల్ కోసం పోటీ పడుతున్నారు. వీళ్లలో విజేతను నిర్ణయించే ఓటింగ్ కూడా ఆసక్తికరంగా సాగుతోంది. దీంతో ఈ సీజన్ విన్నర్ ఎవరు అవుతారు అన్నది సస్పెన్సా మారిపోయింది.

పల్లవి ప్రశాంత్కు అన్యాయం.. విన్నర్ అవుతాడు కుంటే దెబ్బేశారుగా.. నాగార్జునపై విమర్శలు

ఆ వీడియోలు ప్రసారం : బిగ్ బాస్ ఏడో సీజన్లో ఇప్పుడు చివరి వారం కావడంతో ఫైనలిస్టుల జర్నీ వీడియోలను చూపిస్తున్నారు. సోమవారం ఎపిసోడ్లో అమర్దీప్ చౌదరి, అంబటి అర్జున్ బిగ్ బాస్ ప్రయాణాలను చూపించారు. మంగళవారం ఎపిసోడ్లో శివాజి, ప్రియాంక జైన్ వీడియోలను చూపించగా.. బుధవారం జరిగిన ఎపిసోడ్లో ప్రిన్స్ యావర్, పల్లవి ప్రశాంత్ జర్నీలను ప్రసారం చేశారు.

యావర్కు ఎలివేషన్తో : తాజా ఎపిసోడ్లో ప్రిన్స్ యావర్ జర్నీ వీడియోను చూపించారు. అంతకు ముందు బిగ్ బాస్ 'యావర్.. మీరు ఎంతో మంది ప్రజల ప్రేమను పొందాలనే కోరికతో.. పరిచయం లేని మనుషుల మధ్య భాష రాకపోయినా మీలోని భావాలను అందరితో పంచుకొని.. యావర్ ఎవరో ఈ ప్రపంచానికి చూపించాలనే లక్ష్యంతో ఈ ఇంట్లోకి అడుగుపెట్టారు' అంటూ ఎలివేషన్ ఇచ్చాడు.

స్పై బ్యాచ్ హైలైట్గా : ఆ తర్వాత బిగ్ బాస్ 'యావర్.. మీరు ఒక విషయాన్ని ఇష్టపడితే దాని కోసం ఎంత కష్టమైనా పడతారని అందరికీ తెలిసింది. యావర్తో పోటీ అంటే అందరూ ఆలోచించేలా చేశారు. ఆరో వారంలోనే బిగ్బాస్ ఇంటి కెప్టెన్గా నిలాచారు. రూపంలో మీకు దొరికిన అమూల్యమైన స్నేహం కూడా మీ ప్రయాణం సాఫీగా ముందుకు కదిలేందుకు దోహదపడింది' అని చెప్పాడు.

మీ క్యారెక్టర్ తెలిసింది : అనంతరం బిగ్ బాస్ 'యావర్.. మీ కోపం, మీ పట్టుదల మీకు తప్పు కనిపించిన ప్రతి చోటా కనిపించాయి. అది ఎవరైనా నిలదీసే ధైర్యాన్ని ఇచ్చింది. అదే మీరు ఎవిక్ష్ పాస్ను సాధించేలా చేసింది. మీరు దాన్ని తిరిగి ఇచ్చినప్పుడు నీతిగా గెలవాలనే మీ క్యారెక్టర్ అందరికీ నచ్చింది. మీరు ఇలా నిలబడ్డారంటే ప్రేక్షకులు మిమ్మల్ని ఎంత ప్రేమించారో అర్థమైంది' అన్నాడు.

చరిత్ర సృష్టించే దమ్ము : జర్నీ వీడియో తర్వాత యావర్ ఏడుస్తూ.. 'కొంత మంది నాలో చాలా కోపం ఉందని అంటారు. కానీ నాలో చరిత్ర సృాఎష్టించే దమ్ము ఉంది. థాంక్యూ బిగ్బాస్. ఇంత గొప్ప అవకాశం ఇచ్చినందుకు. నేను ఒక్కటే చెప్పాలనుకుంటున్నాను. నేను లైఫ్లో నిలబడితే అవసరం ఉన్న వాళ్లకి సాయం చేస్తా. నాలాంటి వాళ్లను నిలబెడతానికి ప్రయత్నిస్తా' అని చెప్పాడు.

నాకు రెండో అమ్మ : ఆ తర్వాత యావర్ 'నేను హైదరాబాద్ బిడ్డ కాదు.. కోల్కతా బిడ్డ కాదు.. నేను నీ బిడ్డ. సూర్యచంద్రులు ఉన్నంతకాలం నాతో బిగ్బాస్ పేరు కూడా ఉంటుంది. నేను ఎవరు అసలు? నథింగ్ అనుకున్న నన్ను మీరే సంథింగ్ చేశారు. ఐ లవ్ యూ బిగ్బాస్. మీరు నా పైన నమ్మకం ఉంచారు. అందుకే మా అమ్మ నువ్వు. నా రెండో అమ్మ.

సూర్య చిత్ర
శుక్రవారం 15 డిసెంబర్ 2023


# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు








ప్రతి వారం థియేటర్స్ లో డిఫరెంట్ లాంగ్వేజ్ లలో సినిమాలు రిలీజ్ అవుతూ ఉంటాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా వచ్చే సినిమాలలో కొన్ని సైలెంట్ హిట్స్ గా మారుతాయి. కొన్ని హెవీ ఎక్స్ పెక్టేషన్స్ తో వచ్చి డిజాస్టర్ అవుతూ ఉంటాయి. అలాగే డిజిటల్ స్ట్రీమింగ్ సంస్థలు కూడా ప్రతి వారం కొత్త కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ ల ద్వారా ప్రేక్షకులకి ఎంటర్టైన్మెంట్ అందిస్తున్నాయి. ఈ వారం థియేటర్స్ లో రిలీజ్ కాబోయే సినిమాల సంగతి చూసుకుంటే డిసెంబర్ 15న హర్రర్ థ్రిల్లర్ మూవీ పిండం ప్రేక్షకుల ముందుకి వస్తోంది. ట్రైలర్ తోనే ఈ సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. దీనికి కొంత ప్రేక్షకాదరణ ఉండే అవకాశం ఉంది. అదే రోజు కలశ అనే మరో మూవీ రిలీజ్ అవుతోంది. అలాగే బేబీ ఫేమ్ విరాజ్ అశ్విన్ హీరోగా నటించిన జోరుగా హుసారుగా మూవీ రిలీజ్ అవుతోంది. కొత్త కుర్రాళ్ళు చేసిన తికమక తాండ మూవీ కూడా అదే రోజు థియేటర్స్ లోకి రాబోతోంది.




చే(చేగువేరా బయోపిక్) కూడా రిలీజ్ అవుతోంది. ఈ చిన్న సినిమాలలో ఏది ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుంది అనేది చూడాలి. ఇక ఓటీటీలోకి వస్తే అమెజాన్ ప్రైమ్ డిసెంబర్ 15న హాలీవుడ్ మూవీ రీచర్ విడుదల అవుతోంది. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ది మిషన్ ( తెలుగు) డిసెంబర్ 10 నుంచి ప్రసారం కాబోతోంది. డిసెంబర్ 11న డాన్స్ ప్లస్ ప్రో స్ట్రీమింగ్ అవ్వనుంది. డిసెంబర్ 15న మలయాళీ మూవీ ఫ్యామిలీ రిలీజ్ అవుతోంది. అదే రోజు ది ఫ్రీలాన్సర్ : కన్నూజన్ వెబ్ సిరీస్) స్ట్రీమింగ్ కాబోతోంది. నెట్ ఫ్లిక్స్ లో కార్తీ జపాన్ మూవీ డిసెంబర్ 11న రిలీజ్ అవుతోంది. డిసెంబర్ 12న హాలీవుడ్ మూవీస్ కెవిన్ హార్ట్ అండ్ క్రిస్ రాక్, అండర్ ప్రెజర్, కొరియన్ మూవీ సింగిల్ ఇన్ఫెర్నో రిలీజ్ అవుతున్నాయి. డిసెంబర్ 13న 1670 (పోలీస్), హాలీవుడ్ మూవీ కార్ మాస్టర్స్ రష్ టు రిచెస్, డిసెంబర్ 14న హాలీవుడ్ మూవీ ద క్రోన్, డిసెంబర్ 15న హాలీవుడ్ మూవీస్ చికెన్ రన్ డాన్ ఆఫ్ ది నగ్గెట్, యో! క్రిస్మస్ ( హాలీవుడ్ ) స్ట్రీమింగ్ కాబోతున్నాయి. వీటిలో ఎన్ని ప్రేక్షకాదరణ సొంతం చేసుకొని టాప్ ట్రెండింగ్ లోకి వస్తాయనేది చూడాలి.






# ఆలీబాబా 40 దొంగలు (1970)




ఆలీబాబా 40 దొంగలు బి విఠలాచార్య దర్శకత్వంలో గౌతమీ పిక్చర్స్ పతాకంపై నిర్మింపబడిన జానపద సినిమా. 1970 దశకంలో తీసిన ఈ చిత్రం అత్యంత ప్రేక్షకాదరణ పొందినది.

నిర్మాణం ఎన్. రామబ్రహ్మం, అనూరాధాదేవి

సంగీతం ఘంటసాల

తారాగణం

నందమూరి తారక రామారావు, జయలలిత, నాగభూషణం, సత్యనారాయణ, రాజబాబు, రమాప్రభ

కథ

ఒక అడవి ప్రక్క గ్రామంలో ఆలీబాబా తన తల్లితో నివాసం ఉంటాడు. ఆలీబాబా అన్న కాశిం (నాగభూషణం) వ్యాపారస్తుడు, ఊళ్లో పెద్దమనిషి. అన్నా వదినలు వాళ్ళ ఆస్తులను అనుభవిస్తూ పెద్దమేడలో ప్రక్కనే ఉంటారు. ఆలీబాబా అడవికి వెళ్ళి కట్టెలు కొట్టి అమ్ముకొని బ్రతుకుతుంటాడు. తమ్ముడు ఆలీబాబా ఆవారాగా తిరుగుతుంటాడు. అన్నగారికి తమ్ముడంటే యిష్టమే కానీ వాణ్ని బాగు చేయాలని మందలిస్తూ వుంటాడు. వదిన (సూర్యకాంతం)కి మరిది, అతన్ని వెనకేసుకుని వచ్చే అత్తగారు (హేమలత) అంటే మంట

ఇక రెండో వైపు అడవిలో దొంగలనాయకుడు మిక్కిలినేని వాళ్ళు అడవిలో ప్రయాణికులను, గ్రామాలను కొల్లగొట్టి సంపదను ఒక కొండ ప్రాంతంలో గుహలో దాస్తుంటారు. గుహ ద్వారం ఒక మంత్రంతో తెరుచుకుంటుంది. మిక్కిలినేనికి ఓ రోజు వాళ్ళు ఎత్తుకొచ్చిన పెట్టెలో ఓ పాప కనబడితే ముచ్చటపడి ఆమెను పెంచి పెద్ద చేసి మార్జియానా అని పేరు పెడతాడు. సత్యనారాయణకు ఆమె అంటే యిష్టం. కానీ ఆమెకు అతనంటే యిష్టం లేదు. ఊళ్లలో దాన్సులు చేస్తూ ఏ వూరు కాస్త పచ్చగా వుందో చూడాలన్న ప్లానుతో వాళ్ళు ఆలీబాబా వూళ్లో డాన్సు చేస్తుండగా ఆలీబాబా సాహసం చూసి యిష్టపడుతుంది.

కట్టెలు కొట్టుకు వచ్చేందుకు వెళ్ళే ఆలీబాబాకు అప్పుడప్పుడు మార్జియానా కలుస్తుంది. ఒక రోజు అద్దెకు తెచ్చిన గొడ్డలి పారేసుకుని ఏం చేయాలో పాలుపోక ఉన్న అతడికి గుర్రాలపై వెళుతున్న దొంగల గుంపు కనబడుతుంది. వాళ్ళను అనుసరించి వెళ్ళి వాళ్ళ మంత్రం పట్టి దానితో గుహలో ప్రవేశిస్తాడు. అక్కడ కల అపార సంపదను చూసి దానిలో నుంచి కొన్ని సంచులతో గుర్రంపై తీసుకొని రహస్యంగా ఇంటికి వస్తాడు. అన్నా వదినలు వీళ్లింటికి వచ్చినపుడు పోయిన గొడ్డలి బదులు హీరో పక్కింటివాడికి గుప్పెడు వరహాలు యివ్వడం చూస్తారు. వచ్చిన డబ్బుతో అన్నగారి చేతులమీదుగా సత్రాలు కట్టించి, అన్నదానం చేయిస్తున్న ఆలీబాబాను ఎలా వచ్చింది ఇంత సంపద అని నిలదీయడంతో అన్నే కదా అని ఫలానా చోట గుహ వుందని చెప్పడంతో అన్న అక్కడికి ప్రయాణం కడతాడు

గుహకు వెళ్లిన అన్నగారు మంత్రం చదివి లోపలకు వెళ్తాడు కానీ అక్కడ డబ్బు చూసి మతి పోగొట్టుకుని బయటకు వచ్చే మంత్రం మర్చిపోతాడు. దొంగలు వచ్చి అతన్ని పట్టుకుంటారు. దొంగలగుహలో అతన్ని ఎంత తన్నినా తన తమ్ముడి పేరు చెప్పడు. విలన్ సత్యనారాయణ అతన్ని తీసుకుని మిక్కిలినేని యింటికి తీసుకువచ్చి అక్కడ చిత్రహింసలు పెడుతూండగా అతని ఆచూకీ తెలుసుకుని హీరో అక్కడకు వెళతాడు. అక్కడ అతడిని చూసిన మార్జినా అక్కణ్నుంచి పారిపోవడానికి సాయపడింది. దాంతో కోపం వచ్చిన విలన్ హీరోయిన్ను కాల్చబోగా అడ్డుపడిన మిక్కిలినేనికి గుండు తగిలి చనిపోతాడు. అన్నగారిని యిల్లు చేర్చాక హీరో మళ్లీ అక్కడకు వచ్చి హీరోయిన్ను విలన్ బారినుండి కాపాడి తెసుకొస్తాడు. అన్నగారికి వైద్యం చేసి మామూలు మనిషిని చేయడానికి వైద్యుడు అల్లు రామలింగయ్యకు కళ్లకు గంతలు కట్టి తీసుకుని వస్తాడు. అన్నగారు బాగుపడ్డారు.

దొంగలు తమ గుహ ఆచూకీ తెలిసున్నవాడి గురించి వాకబు మొదలెట్టారు. తన్నిన వాడికి వైద్యం కావాలి కాబట్టి గ్రామ వైద్యుడిని పట్టుకుని కళ్లకు గంతలు కట్టి తీసుకెళితే ఇదే యిల్లు అంటాడు. అప్పుడు దొంగ తలుపుమీద ఓ మార్కు పెడతాడు. మార్జియానా అది చూసి పక్కనున్న యిళ్లన్నిటికీ అదే మార్కులు పెడుతుంది. దాంతో దొంగ కనుక్కోలేకపోతాడు. మరునటిరోజు యింకో విధంగాచేసినా అలాగే జరుగుతుంది.

అత్తర్ సాయిబు వేషంలో ఉన్న విలన్ను మోర్జియానా కంట పడుతుంది. ఆమె కోసం ఊరిపై దాడి చేయబోతాడు. కానీ హీరో వుపాయంతో పశువుల కొమ్ములకు, చెట్ల కొమ్మలకు దివిటీలు కట్టి దొంగలను హడలగొడతాడు. అదంతా హీరో బలగమే అనుకుని బెదిరిన విలన్ పీపాల్లో తన అనుచరులను దాచి హీరో యింటికి తీసుకుని వస్తాడు. 39 పీపాల్లో తన అనుచరులను దాచి, చప్పట్లు తట్టినవుడు రమ్మనమని చెప్తాడు. ఆలీబాబా తల్లి హీరోయిన్ను నూనె తీసుకురమ్మనమని అంటే ఆమె పీపాలో మనుష్యులు వున్న సంగతి తెలుస్తుంది. తను వెళ్లి విలన్ముందు డాన్సు చేస్తూండగా గంట కొట్టినవుడల్లా ఆలీబాబా పీపాలను కిందకు దొర్లించేస్తాడు.

దొంగలనాయకుడు హీరోయిన్ను గుహకు ఎత్తుకుని బంధించి హింసిస్తుంటే హీరో వచ్చి విలన్తో యుద్ధం చేసి మార్జియానాను కాపాడి ధనం తీసుకువచ్చి ఆమెను పెళ్లాడి అందరికీ ధాన ధర్మాలు చేస్తూ కాలంగడువుతాడు

విశేషాలు

అరేబియన్ నైట్స్ ప్రకారం ఆలీబాబా కథలో అతను దొంగల గుహ కనిపెట్టేనాటికే వివాహితుడు. అతనికి తన తెలివితేటలతో అడుగడుగునా సహాయపడిన మార్జియానా అతని అన్నగారి యింట్లో పనిమనిషి. ఇందులో హీరోని ప్రేమించిన దొంగల నాయకుడి కూతురుగా మార్చుకొన్నారు.

నిజానికి ఒరిజినల్లో ఆలీబాబు దానాలు గట్రా చేసేయడు. దొంగల నాయకుణ్ని చంపి తనను రక్షించిన మార్జియానాకు బానిసత్వం నుండి విముక్తి ప్రసాదించి తన అన్నగారి అబ్బాయికిచ్చి పెళ్లి చేస్తాడు. ఆ తర్వాత దొంగల గుహకు అప్పుడప్పుడు వెళ్లి డబ్బు తెచ్చుకుంటూ వుంటాడు. తన తర్వాత పిల్లలకు, మనుమలకు ఆ మంత్రం నేర్పి తరతరాలుగా ధనికులుగా వుండేట్లు చేస్తాడు.

ఈ పేరుతో ఎంజీఆర్, భానుమతి లతో మొదట తమిళంలో తీసారు, తరువాత దానినే తెలుగులో డబ్బింగ్ చేసారు. అయితే ఆ సినిమాకు ఈ సినిమాకు చాలా మార్పులున్నాయి. తమిళ సినిమాలో అన్న చనిపోతాడు. శవాన్ని తీసుకొచ్చిన హీరో దానిని కుట్టి తరువాత జబ్బుతో చనిపోయినట్టుగా చెప్పి దహనక్రియ చేస్తాడు.









పాటలు

1. అల్లా యాఅల్లా మనిషికి మనిషికి రకరకాలుగా ఘంటసాల
2. చలాకైన చిన్నది బలేబలేగున్నది కన్నుసైగ సుశీల, ఘంటసాల
3. చల్లచల్లని వెన్నెలాయె మల్లెపూల పానుపాయె జయలలిత
4. నీలో నేనై, నాలో నీవై, తీయని కలలే కందాము ఎడబాయని జంటగ వుందాము సుశీల, ఘంటసాల
5. భామలో చందమామలో ఘంటసాల,సశీల, ఎల్.ఆర్. ఈశ్వరి, ఎస్.పి.బాలు
6. మరీ అంతగా బిడియమైతే మనసు ఆగనంటుంది ఘంటసాల, సుశీల
7. లెలో దిల్బహార్ అత్తర్ దునియా మస్తానా అత్తర్ ఒక్కసారి ఘంటసాల
8. సిగ్గు సిగ్గు చెప్పలేని సిగ్గు తొలి చిగుళ్ళు వేసే సిగ్గు సుశీల, ఘంటసాల

# ఇస్మార్ట్ బ్యూటీ కిరాక్ లుక్



తెలుగు చిత్రసీమలో ఒకే ఒక్క సినిమాతో లైమ్ లైట్ లోకి వచ్చిన హీరోయిన్స్ లో నభా నటేశ్ ఒకరు. డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కించి ఇస్మార్ట్ శంకర్ మూవీతో ఫుల్ క్రేజ్ సంపాదించుకుంది. ఆ చిత్రంలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోసి తెలంగాణ స్లాంగ్ తో అదరగొట్టేసింది. ఆమె కెరీర్ కి ఆ పాత్ర మంచి బూస్ట్ ఇచ్చింది. అంతకుముందు ఒకటి రెండు సినిమాలు చేసినా.. ఇస్మార్ట్ శంకర్ తో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ సుధీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. ఆ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంది. చివరగా.. యంగ్ హీరో నితిన్ కు జోడీగా మ్యాస్ట్రో సినిమాలో నభా నటించింది. హిందీలో సూపర్ హిట్ అయిన అందాదున్ మూవీకి తెరకెక్కిన ఈ సినిమా నిరాశపరిచింది. ఆ తర్వాత అనుకోకుండా ఓ రోడ్డు ప్రమాదానికి గురైంది. రెండు చోట్ల ఎముకలు విరగడం వల్ల ఆపరేషన్ చేయించుకుంది. ఆ తర్వాత ఏడాది పాటు సినిమాలకు దూరమైంది. మళ్లీ ఇప్పుడు ఆఫర్స్ కోసం ట్రై చేస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో బ్యూటీ ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తన హాట్ హాట్ ఫొటోలను షేర్ చేస్తూ ఆకర్షిస్తోంది. అందాల ప్రదర్శనలో ఎలాంటి హద్దులు లేకుండా గ్లామర్ డోస్ ను పెంచుతోంది. నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది. ఇటీవలే పుట్టినరోజు జరుపుకున్న ఈ బ్యూటీ.. తాజాగా కొత్త ఫొటోలను షేర్ చేసింది. పింక్ కలర్ డ్రెస్ తో దిగిన ఫొటోలను పంచుకుంది. చిన్న సైజు డ్రెస్ కొంటె చూపు లతో ఆకట్టుకుంటోంది. నేను మీ బార్బీ గర్ల్ ను అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఆమె చూపులకు నెటిజన్లు ఫిదా అయిపోయారు. చాలా క్యూట్ గా ఉన్నావ్ అమ్మడంటూ కామెంట్లు చేస్తున్నారు. మళ్లీ తెలుగు వెండితెరపై అవకాశాలు అందుకుని హీరోయిన్ గా బిజీ అవ్వాలని కోరుకుంటున్నారు.

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# ఏంజిల్ లుక్‌లో రాశి

ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. పేరుకు తగ్గట్లుగానే అందాన్ని రాసి పోసినట్లుగా ఉంటుంది అంటూ మొదటి సినిమా నుంచే తెలుగు ప్రేక్షకులు ఈమెను అభిమానించడం మొదలు పెట్టారు. టాలీవుడ్ లో రానించాలంటే బరువు కాస్త తక్కువ అవ్వాలని భావించిన రాశి ఖన్నా చాలా కష్టపడి తక్కువ సమయంలోనే సన్నగా నాజూకుగా మారింది. అయితే అదృ్టాఎష్టం కలిసి రాకపోవడంతో ఒక్కటి రెండు మినహా పెద్ద హీరోల సినిమాల్లో నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. ప్రస్తుతం టాలీవుడ్ కంటే కోలీవుడ్ లో ఎక్కువగా కనిపిస్తున్న ముద్దుగుమ్మ రాశి ఖన్నా సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ అన్ని భాషల ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతోంది. తాజాగా ఈ అమ్మడు ఇలా ఏంజిల్ లుక్ లో కనిపించి వైరల్ అయింది. వైట్ డ్రెస్ లో రాశి ఖన్నా ఫోటోలు నిజంగా ఏంజిల్ అన్నట్లుగా ఉన్నాయి అనిపిస్తోంది. బ్లాక్ అండ్ వైట్ లో పూర్తి వైట్ డ్రెస్ లో రాశి ఖన్నా భలే ఉంది. మరో సారి పేరు కు సార్థకం అన్నట్లుగా అందాల రాశి అనిపించుకుంది అంటూ నెటిజన్స్ మరియు అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఏంజిల్ అవతారంలోని అందాల రాశి పై మీరు ఒక లుక్కేయండి.



# మరపురాని మెలోడీ బ్రదర్స్ రాజన్ నాగేంద్ర

కర్పూర వీణలు కస్తూరి వీణలు కవుల ఊహాగానాలకు పల్లవులు. రాజన్– నాగేంద్ర సంగీతం అమ్మవారి సారణి వీణ ఝుంకారంతో ఓంకార స్వరంగా నినదించింది. వారి రాగాలలో ఆరు రుతువులూ ఉయ్యాలలూగాయి. కృష్ణా తరంగాలు, కిన్నెరసానులు నాట్యం చేశాయి. వాయులీనాలుగా, కంకరరాలను సైతం తేనెవెన్నెల లేహ్యాలతో అనునయించిన లలిత లావణ్య బాణీలవి. సినీ కవులకు నంది పురస్కారాలు ప్రకటించిన తరువాత తొలి పురస్కారం నాకు తెచ్చిపెట్టింది వారికి నేను రాసిన మానస వీణా మధుగీతం మన సంసారం సంగీతం గీతం. రసహృదయులు నవతా కృష్ణంరాజు గారు నిర్మించిన పంతులమ్మ చిత్రంలోనిదీ పాట. ఆ పాట నాడు ఎంతగానో ఆదరణ చూరగొన్నది. ఎంవీఎల్ వంటి విజ్ఞులు ఆ పాటను అక్షరాలు ఆరాధించడం, వివిధ పత్రికల్లో రాయడం జరిగింది. అందులో కురిసేదాకా అనుకోలేదు శ్రావణ మేఘమని... తడిసే దాకా అనుకోలేదు తీరని దాహమని వంటి చరణాలు వాటి చుట్టూ అలుముకున్న వర్ష గీతావరణం వారికే చెల్లింది. వాద్య హృదయభాషకు మధురిమలు హత్తిని మెత్తని సరిగములు వారివి. పంతులమ్మ చిత్రం ఆనాడు పాటలమ్మగా పేరు తెచ్చుకుంది. అందులో ప్రతి పాటా రాగభావాల పూలబాట. అందుకు నిదర్శనాలు... పండగంటి ఎన్నెలంతా సెందరయ్యా దండగైపోయింది సెందెరయ్యా, ఎడారిలో కోయిలా తెల్లారని రేయిలా, మనసెరిగినవాడు మా దేవుడు తదితర గీతాలు.





దురితమైన స్వరము, దూకుడైన నడక ఏనాడూ వారి స్వర సంప్రదాయంలో కానవచ్చేవి కావు. ఆ సోదరులిద్దరి జీవన విధానం, మాటవరస అందుకు తగినట్లే ఉండేవి. వారి కంపోజింగ్ గది ప్రార్థనా మందిరంలా ఏకాగ్రతకు నిలయంగా భాసించేది. మంత్రాలయ రాఘవేంద్రస్వామి ధ్యానం వారి ప్రథమ ప్రాణం. శ్రుతిలయలు స్వరపదాలు మిగిలిన వారి నాలుగు ప్రాణాలు. పరిమళాచార్యుని ద్వైత సంప్రదాయ పరిమళాలు వెదజల్లే అగరువత్తుల ధూమగంధాలతో సంగీత జ్ఞానము భక్తి వినా సన్మార్గము గలదే అన్న త్యాగరాజ స్వామి కీర్తన రూపుదాల్చినట్లు ఉండేది వారి స్వర కల్పనా ప్రాంగణం. నాగమల్లి, నాలుగు స్తంభాలాట, మూడుముళ్లు, ఇంటింటి రామాయణం, సొమ్మొకడిది సోకొకడిది, వయ్యారి భామలు వగలమారి భర్తలు, అ ఆ ఇ ఈ, మంచుపల్లకి వంటి చిత్రాలు సంగీత రంజితాలు కావడానికి రాజన్–నాగేంద్రల తపశ్శక్తి ప్రధాన కారణం. ఆ చిత్రాల్లో సంగీత సాహిత్యాల ఏకత్వం అద్వైత సిద్ధికి ప్రబల నిదర్శనం. అంతటిదీ ఆ స్వరపదసంధానం. అందుకు మూల కారకులు దర్శకులు జంధ్యాల, సింగీతం శ్రీనివాసరావు. కథ, సన్నివేశాలు సజీవమైతే పాటలూ పది కాలాలలపాటు నిలిచి ఉంటాయి.



నైమిశారణ్యాలలో, గంధమాదన పర్వాతాలలో, చిరవుంజి చినుకులలో, సుందర వన సాగరతీరాలలో, మలయానిలాలలో వీచే పవన పరిమళాలు రాజన్ నాగేంద్రల సుస్వరాలు. అవి వాతావరణ కాలుష్య జనితాలు కావు. అతీతమైనవి అతి మధురమైనవి.

అల్లో నేరేడు పళ్లు అమ్మాయి కళ్లు అంటూ అల్లరి పాట చేసినా, రాగవల్లరిగా తీర్చిదిద్దిన సుకుమారులు రాజన్–నాగేంద్ర. కాస్తందుకో దరకాస్తందుకో ప్రేమ దరకాస్తందుకో అనే మనవిని మధురంగా పలికించిన జంటకవులు వారు. అన్నిటికీ మించి ఆప్తమిత్రులు, ఆత్మసాక్షులు ఈ అపూర్వ సహోదరులు.



రాజన్ మరియు నాగేంద్రలు మైసూరులోని శివరాంపేటలో మధ్యతరగతి సంగీత కుటుంబంలో జన్మించారు. వాళ్ల నాన్న రాజప్ప హార్మోనియం, ఫ్లూట్ ప్లేయర్, మూకీ సినిమాలకు నేపథ్య సంగీతం వాయించేవాడు. రాజన్ వయోలిన్ విద్వాంసుడు అయితే, నాగేంద్ర జలతరంగ్ లో నిపుణుడు. ఈ సోదరులు జయ మారుతి ఆర్కెస్ట్రా కోసం ప్రదర్శనలు ఇచ్చేవారు.

రాజన్, నాగేంద్రలకు కర్ణాటక మరియు హిందుస్థానీ శాస్త్రీయ సంగీతంపై మంచి పట్టు ఉంది. స్వతంత్ర సంగీత దర్శకులుగా, రాజన్ మరియు నాగేంద్రలు 'సౌభాగ్య లక్ష్మి' చిత్రం కోసం అరంగేట్రం చేశారు, ఇది వారికి అవకాశాలను తెరిచింది. 1950ల నుండి 1990ల ప్రారంభం వరకు నాలుగు దశాబ్దాల పాటు దక్షిణాది చిత్ర పరిశ్రమను, ముఖ్యంగా కన్నడ మరియు తెలుగు చిత్రాలను పాలించారు. ఎన్నో చిరస్మరణీయమైన మరియు మధురమైన పాటలను అందించడం ద్వారా తమకంటూ ఒక సముచిత స్థానాన్ని ఏర్పరచుకున్నారు.

ఇందులో న్యాయవే దేవుడు సినిమాలోని ఆకాశవే బీలాలి మేలే, చందనద గొంబేలోని ఆకాశదింద ధరేగిలిదా, పావన గంగలోని ఆకాశ దీపం నేను, బయలు దారిలోని బాణాలు నేనే భువియాళ్లు నేనే, హోస బలిగే ఉన్నాయి. కన్నడలో 'నా నిన్న బిడలారే' నుండి నీ జోటెయాడే. తెలుగులో హిట్ అయిన కొన్ని పాటలు 'పూజలుసేయ', 'ఇంటింటి రామాయణం' మరియు 'మానస వీణ మధుగీతం'. వీరిద్దరూ కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, తుళు, హిందీ మరియు సింహళ భాషల్లో 400–బేసి చిత్రాలకు సంగీతాన్ని అందించారు.

# ఆరెంజ్ డైరెక్టర్ మళ్లీ అదే రిస్క్

బొమ్మరిల్లు సినిమానే ఇంటిపేరుగా మార్చుకున్న బొమ్మరిల్లు భాస్కర్ తరువాత పరుగు మూవీతో మరో సూపర్ హిట్ కొట్టారు. అయితే మూడో సినిమా ఆరెంజ్ అతనికి చాలా కాలం అడ్రెస్ లేకుండా చేసింది. ఒంగోలు గిత్తా అంటూ మాస్ అటెంప్ట్ చేసి నిలబడే ప్రయత్నం చేసిన వర్క్ అవుట్ కాలేదు. దీంతో సుదీర్ఘ విరామం తీసుకొని మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచలర్ అంటూ అఖిల్ తో హిట్ కొట్టాడు. ఈ మూవీ లవ్ అండ్ ఫ్యామిలీ కంటెంట్ తోనే తెరకెక్కింది. అఖిల్ కెరియర్ లో చెప్పుకోదగ్గ హిట్ మూవీగా ఈ సినిమా నిలిచింది. దీని తర్వాత నెక్ట్స సినిమా కోసం మళ్ళీ బొమ్మరిల్లు భాస్కర్ చాలా టైం తీసుకున్నారు. గీతా ఆర్ట్స లో మూవీ చేస్తాడని ప్రచారం జరిగింది. అలాగే చాలా మంది హీరోల పేర్లు వినిపించాయి. అయితే గత కొంతకాలం నుంచి సిద్ధూ జొన్నల గడ్డతో ఒక మూవీ ఉంటుందనే టాక్ బయట కొచ్చింది. ఈ మధ్య మంచి కంటెంట్ బేస్డ్ కామెడీ అండ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ కథలతో సక్సెస్ లు అందుకుంటూ సిద్ధూ జొన్నలగడ్డ లీడ్ లోకి వచ్చాడు. డీజే టిల్లు అతన్ని స్టార్ గా మార్చేసింది. ఇప్పుడు దానికి సీక్వెల్ టిల్లు



# కొత్త దర్శకులతో కొత్త కొత్తగా

మరో 15రోజుల్లో 2023 అయిపోతుంది. కొత్త ఆశలు, ఆశయాలతో 2024కు స్వాగతం పలికేందుకు ప్రపంచమంతా సిద్ధమవుతోంది. అయితే సినీ భవిష్యత్ పై కొత్త ఆశలు చిగురించేలా ఎప్పుటికప్పుడు యువ ప్రతిభావంతులు.. సినీ ప్రపంచానికి పరిచయమవుతూనే ఉంటారు. 2023లో కొందరు దర్శకులు తమ సత్తాను చాటుకోగా.. మరికొందరు తమ ఫస్ట్ ప్రయత్నంలో తడబడినా కావాల్సిన అనుభవాన్ని సంపాదించుకున్నారు. ఒక్కసారి రివైండ్ చేసుకుందాం. హాస్యనటుడిగా అందరీ సుపరచితమైన వేణు.. ఈ ఏడాది అందరినీ ఆశ్చర్యపరిచారు. బలగం సినిమాతో మెగా ఫోన్ పట్టారు. చిన్న సినిమాగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ సాధించింది. పెద్ద పెద్ద స్టార్లు లేని ఈ చిత్రం.. మంచి లాభాలతో పాటు వేణుకు గుర్తింపు తెచ్చిపెట్టింది. సహజమైన చిత్రీకరణ, తెలుగు మట్టికథ, భావోద్వేగాలు, మంచి సంగీతం. ఇవన్నీ ఈసినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ఇప్పుడు వేణు.. నాని లాంటి టాప్ హీరోలకు కథలను చెప్పే పనిలో బిజీగా ఉన్నారు. 10లో రెండు మన హీరోవే! నేచురల్ స్టార్ నాని దసరాతో ఆకట్టుకున్నారు మరో కొత్త డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల. నానిలో ఎప్పుడూ చూడని మాస్ కోణాన్ని చూపించి తన తొలి సినిమాను పాన్ ఇండియా స్థాయిలో మలిచారు శ్రీకాంత్. మిగతా భాషల్లో పెద్దగా ఆడకపోయినా.. టాలీవుడ్ లో మాత్రం సత్తా చాటింది. కొత్త దర్శకుడు శ్రీకాంత్ కు అవకాశమిచ్చిన నాని.. మరో డైరెక్టర్ శౌర్యువ్ కుడా హాయ్ నాన్న రూపంలో ఛాన్స్ ఇచ్చారు. శౌర్యువ్ కూడా ఆ అవకాశాన్ని చక్కగా వాడుకున్నారు. ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా రూపొందిన ఈ సినిమా అందరినీ ఆకట్టుకుంటోంది. మ్యాడ్ చిత్రంలో మెగా ఫోన్ పట్టుకున్నారు డైరెక్టర్ కళ్యాణ్ శంకర్. చిన్న సినిమాగా విడుదలై మంచి వసూళ్లు రాబట్టింది. కాలేజీ కుర్రాళ్ల కథతో యూత్ ను కట్టిపడేలా స్క్రిప్ట్ రాసుకుని అందరినీ అలరించారు. వినోదంపై మంచి పట్టు ఉన్న దర్శకుడిగా పేరు సంపాదించారు. మరో యంగ్ హీరో నాగశౌర్య రంగబలి సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు పవన్ బాసంశెట్టి. సుమంత్ ప్రభాస్ డైరెక్టర్ గా, నటుడిగా చేసి మేమ్ ఫేమస్ సినిమా కూడా విజయం సాధించింది. హీరో మహేశ్ సుమంత్ ను పొగడ్తలతో ముంచెత్తడం, స్వయంగా తన బ్యానర్ లో సినిమా చేసే అవకాశం ఇస్తానని చెప్పడం వార్తల్లో ప్రత్యేకంగా నిలిచింది. అదే చాయ్ బిస్కెట్ నిర్మాణంలో వచ్చిన మరో చిత్రం రైటర్ పద్మభూషణ్ తో షణ్ముఖ ప్రశాంత్ దర్శకుడయ్యారు. క్లీన్ ఎంటర్ టైన్మెంట్ ఫ్యామిలీ ఆడియన్స్ ను ఈ సినిమా బాగా ఆకట్టుకుంది. 'రాశి' మార్టిన్ లూథర్ కింగ్ తో దర్శకురాలిగా పరిచయమైన పూజ కొల్లురు.. మంచి ప్రశంసలు అందుకున్నారు. కార్తికేయ బెదురులంక సినిమాతో క్లాక్స్ దర్శకుడిగా పరిచమయ్యారు. సినిమా పెద్దగా రాణించకపోయినా కానీ దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్నారు. 7:11 అనే టైమ్ ట్రావెల్ సినిమాతో దర్శకుడిగా మారిన చైతు మాదాల.. చిన్న సినిమాతో పెద్దగా అనుభూతిని కలిగించే ప్రయత్నం చేశారు. అయితే ఈ ఏడాది తొలి ప్రయత్నంలో నిరాశపరిచిన దర్శకులు కూడా చాలా మంది ఉన్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరంతో మీటర్ సినిమా తీసిన కొత్త దర్శకుడు రమేష్ కదూరి నిరాశపరిచారు. కిరణ్ తోనే మరో సినిమా వినరో భాగ్యము తీసిన మురళీ కిషోర్ కూడా మెప్పించలేకపోయారు. కళ్యాణ్ రామ్ తో అమిగోస్ తీసిన రాజేందర్ రెడ్డి కూడా ఆకట్టుకోలేకపోయారు. త్రివిక్రమ్ అప్పుడు మిస్, ఇప్పుడు మహేష్ తో.. కార్తికేయ-2 తర్వాత నిఖిల్ తో స్పై సినిమా తీసిన గ్యారీ బీ హెచ్ కూడా నిరాశపరిచారు. కళ్యాణం కమనీయం తో అనిల్ కుమార్, నేను స్టూడెంట్ ని సర్ తో రాకీ ఉప్పలపాటి, చాంగురే బంగారు రాజాతో సతీశ్ వర్మ, ఆది కేశవతో శ్రీకాంత్ రెడ్డి.. ఇలా తమ తొలి ప్రయత్నంలో నిరాశపరిచారు. మొత్తానికి 2023 కొత్త దర్శకులకు మిశ్రమ ఫలితాల్ని ఇచ్చినప్పటికీ శ్రీకాంత్ ఓదెల, వేణు, కళ్యాణ్ శంకర్, శౌర్యువ్ లాంటి వారికి మెగా ఫోన్ పట్టేలా చేసింది.

# వ్యూహంపై క్లారిటీ

వివాదాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గత కొన్ని రోజులుగా 'వ్యూహం' సినిమా తో వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. ఆయన ఈ సినిమా పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో రూపొందించిన విషయం తెల్సిందే. ఈ సినిమా ఏపీకి సంబంధించిన రాజకీయాలపై ఉంటుంది అనే విషయం ఇప్పటికే అందరికి క్లారిటీ వచ్చింది. కొందరు ఈ సినిమా పై వ్యతిరేకంగా విడుదల కావద్దు అంటూ డిమాండ్ చేస్తూ ఉంటే మరి కొందరు మాత్రం వర్మ ఈ సినిమా ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తానికి వర్మ తన వ్యూహం సినిమా విడుదల విషయంలో ఉన్న సందిగ్ధం ను, సస్పెన్స్ ను తొలగిస్తూ విడుదల తేదీని ప్రకటించాడు. లో రెండు మన హీరోవే! ఇన్ని రోజులు వ్యూహం మాత్రమే అనుకుంటే వర్మ కొత్తగా శపథం ను కూడా తెరపైకి తీసుకు వచ్చాడు. వ్యూహం ను రెండు





భాగాలుగా విడుదల చేయబోతున్న వర్మ మొదటి పార్ట్ ను వ్యూహంగా రెండో భాగంను శపథం (వ్యూహం 2)గా విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా తెలియజేస్తూ తేదీల విషయంలోనూ క్లారిటీ ఇచ్చాడు. వ్యూహం సినిమా ను ఈనెల 29న విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించాడు. ఇక శపథం సినిమా ను జనవరి 25న విడుదల చేయబోతున్నాడు. కేవలం నెల రోజుల్లోనే రెండు సినిమాలను వర్మ విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నాడు. వ్యూహం తో పాటే శపథం కూడా రూపొందింది. కనుక ఏమాత్రం ఆలస్యం చేయకుండా సంక్రాంతి తర్వాత ఆ సినిమాను విడుదల చేసే విధంగా వర్మ ప్లాన్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ రెండు సినిమాలు కూడా వచ్చే ఏడాది వేసవి లో జరుగబోతున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం చూపిస్తాయని రాజకీయ వర్గాల్లో కొందరు మాట్లాడుకుంటూ ఉన్నారు. మరి వర్మ వ్యూహం ఏపీ ఎన్నికల్లో ఎలా పని చేస్తుందో చూడాలి.



# చూపు తిప్పుకోనివ్వని సోనమ్

తెలుగు ప్రేక్షకులకు బాబు బంగారం మరియు ఆటాడుకుందాం రా సినిమాలతో పరిచయం అయిన పంజాబీ ముద్దుగుమ్మ సోనమ్ ప్రీత్ బజ్వా. ఈ అమ్మడు పంజాబీ, హిందీ సినిమాలతో పాటు సౌత్ సినిమాలతో కూడా ఆకట్టుకుంది. మూడు చిన్న వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు సుదీర్ఘ కెరీర్ ను కొనసాగిస్తోంది. ఇప్పటికి కూడా పంజాబీ సినిమాలతో బిజీ బిజీగా ఉన్న ఈ అమ్మడు ఈ ఏడాది ఏకంగా మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. వచ్చే ఏడాది మరో రెండు మూడు సినిమాలను కూడా ఈమె నుంచి ప్రేక్షకులు ఆశిస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడి జోరు మామూలుగా లేదు. రెగ్యులర్ గా పిక్స్ తో సందడి చేస్తూనే ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు టోన్ జీన్స్ ధరించి నడుము అందం చూపిస్తూ టాప్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. లాంగ్ షాట్ లో సోనమ్ చాలా అందంగా ఉందని, ఈ ఫోటోను చూస్తూనే ఉండాలని అనిపిస్తోందని.. చూపు తిప్పుకోనివ్వని అందం ఈ అమ్మడి సొంతం అన్నట్లుగా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ అమ్మడు తెలుగు లో మరిన్ని సినిమాలు చేయాలని నెటిజన్స్ కోరుకుంటున్నారు. ముందు ముందు అయినా ఈ అమె నుంచి తెలుగు సినిమాలు వస్తాయేమో చూడాలి. అందంతో పాటు నటనతో మెప్పించి అవార్డులు అందుకున్న ఘనత ఈ అమ్మడి సొంతం. కనుక నటిగా ఈ అమ్మడు మరింత బిజీ అవ్వాలంటూ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.




# జాన్వీ చెల్లెలి డెబ్యూ ఇదే



అతిలోక సుందరి శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ డెబ్యూ ఫిక్సైందా? 2024 లో అమ్మడు హీరోయిన్ గా పరిచయం కాబోతుందా? అంటే అవుననే తెలుస్తోంది. ఇటీవలే 'ది అర్చిస్' తో ఖుషీ కపూర్ లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో అమ్మడి రోల్ చిన్నదే. తెరపై కనిపించినంత సేపు నటిగా మంచి మార్కులు పడ్డాయి. కానీ తనతో పాటు ఇంకా బాలీవుడ్ నుంచి చాలా మంది స్టార్ కిడ్స్ ఉండటంతో ఖుషీ కది పర్ఫెక్ట్ లాంచింగ్ కాలేకపోయింది. దీంతో ఖుషీ కపూర్ హీరోయిన్ గా కనిపించేది ఎప్పుడు అన్న అంశంగా ఆసక్తికరంగా మారింది. తాజాగా ఖుషీ అందుకు ఎక్కువ సమయం తీసుకోలేదని తెలిపోయింది. 'ది అర్చిస్' తో లాంచ్ అవుతూనే హీరోయిన్ గా ప్రాజెక్ట్ ని ఫైనల్ చేసుకుంది. అక్క జాన్వీ కపూర్ తరహాలోనే చెల్లెలు సైతం ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ధర్మ ప్రొడక్షన్స్ లోనే హీరోయిన్ గా పరిచయం కాబోతుంది. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి కరణ్ జోహార్ ముందుకొచ్చారు. ట్విస్ట్ ఇదే సినిమాతో బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ కూడా హీరోగా పరిచయం అవుతున్నాడు. ఆ యంగ్ హీరోకి జోడీగానే ఖుషీ కపూర్ ని కరణ్ ఫైనల్ చేసారు. శౌనా గౌతమ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదొక రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్. ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధమైంది. వచ్చే ఏడాది చిత్రీకరణ ప్రారంభించాలని నిర్మాణ సంస్థ ప్లాన్ చేస్తోంది. అందుకు తగ్గ ఏర్పాట్లు జరుగుతున్నాయి.మొత్తానికి కరణ్ ఈ సారి ఇద్దరు వారసుల్ని ఈసారి వెండి తెరకు పరిచయడం విశేషంగానే భావించాలి. సైఫ్ అలీఖాన్ బాలీవుడ్ లో స్టార్ హీరోగా కొనసాగుతున్నారు. ఇప్పుడాయన వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ఇబ్రహీం అలీఖాన్ మ్యాకప్ వేసుకుంటున్నాడు. శ్రీదేవి పెద్ద కుమార్తె జాన్వీ ఇప్పటికే హీరోయిన్ గా రాణిస్తోంది. ఇప్పుడు చెల్లెలు కూడా మ్యాకప్ వేసుకోవడంతో శ్రీదేవి కోరిక కూడా నెరవేరు తున్నట్లే. తండ్రిగా బోనీకపూర్ కుమార్తెల బాధ్యతల్ని అన్ని రకాలు గా పరిపూర్ణం చేస్తున్నారు.













జోరుగా హుషారుగా

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



ఆలయ